ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.22.09.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోది ఈరోజు అరుణాచల్ ప్రదేశ్ లో 5 వేల 100 కోట్ల రూపాయల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించారు.
2. స్వావలంబన భారతదేశం అనే సంకల్పాన్ని సాధించడంలో తదుపరి తరం GST సంస్కరణ పెద్ద పాత్ర పోషించబోతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.
3. అర్హత కలిగిన 25 లక్షల కుటుంబాలకు కొత్తగా ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత కనెక్షన్లను అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.
4. ఒడిషా, పశ్చిమబెంగాల్ లో అక్కడక్కడ ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

పిఎమ్

ప్రధానమంత్రి నరేంద్ర మోది ఈరోజు అరుణాచల్ ప్రదేశ్ లో 5 వేల 100 కోట్ల రూపాయల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించారు. షియోమీ జిల్లాలో రెండు పెద్ద జల విద్యుత్ ప్రాజెక్టులకు, తవాంగ్ జిల్లాలో కన్వెన్షన్ కేంద్రాలకు మోదీ వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. కనెక్టివిటీ ఆరోగ్యం, అగ్ని మాపక భద్రత మొదలైన ఒక వెయ్యి 290 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు కూడా మోదీ శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఈటా నగర్ లోని ఇందిరా గాంధీ పార్క్ వద్ద జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి మాట్లాడుతూ... తాను కనీసం 70 సార్లు ఈశాన్య రాష్ట్రాలను సందర్శించానని తెలిపారు. ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలను కూడా లక్ష్మీదేవి రూపాలుగా తాము భావిస్తామని, అందువల్ల ఈ ప్రాంతాలు అభివృద్ధిలో వెనుకబడి ఉండటాన్ని చూడలేమని అన్నారు. నూతన తరం జిఎస్.టి సంస్కరణల ద్వారా మహిళలకు ఎంతో లాభం కలుగుతుందని అన్నారు. అరుణాచల్ ప్రదేశ్ నుంచి అగర్తలా ఎయిర్ పోర్టు చేరుకున్న ప్రధానమంత్రి హెలికాప్టర్ ద్వారా ఉదయపూర్ కు వెళ్ళారు. త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో ప్రధానమంత్రి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ సంస్కృతి వారసత్వాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను ప్రధానమంత్రి సందర్శించారు.

(సౌండ్ బైట్)

ఎన్.ఎస్.డి.

PM - ITANAGAR

అరుణాచల్ ప్రదేశ్, ఈటా నగర్ లోని వివిధ స్థానిక వ్యాపారస్తులతో, వ్యవస్థాపకులతో ప్రధానమంత్రి నరేంద్ర మోది సంభాషించారు. వ్యాపారస్తులు సువాసన గల టీ, ఊరగాయలు, పసుపు, బేకరీ ఉత్పత్తులు, హస్తకళలను ప్రదర్శించారని సామాజిక మాధ్యమం పోస్ట్ ద్వారా ప్రధానమంత్రి తెలియజేశారు. కొత్త తరం జిఎస్టి సంస్కరణలు, జీఎస్టీ బచత్ ఉత్సవ్ ప్రారంభించిన సందర్భంగా వ్యాపారస్తులు తమ మద్దతును తెలియజేశారని మోది తెలిపారు.

ఈ సంస్కరణ వల్ల కీలక విభాగాలైన మత్స్య పరిశ్రమ, వ్యవసాయం, ఇతర స్థానిక సంస్థలకు ఏ విధంగా లాభం చేకూరుతుందో వారు తెలిపారని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

ఎన్ఎస్డీ

GST - రియాక్స్

స్వావలంబన భారతదేశం అనే సంకల్పాన్ని సాధించడంలో తదుపరి తరం GST సంస్కరణ పెద్ద పాత్ర పోషించబోతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతి ఇంటిని స్వదేశీ చిహ్నంగా మార్చాలని, ప్రతి దుకాణాన్ని స్వదేశీ వస్తువులతో అలంకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలను ప్రోత్సహించారని అన్నారు. మోదీ నెక్స్ట్-జెన్ GSTతో పేదలు, మధ్యతరగతికి డబుల్ బోనాంజాను అందించారని సోషల్ మీడియా పోస్ట్ లో హోంమంత్రి పేర్కొన్నారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ... నెక్స్ట జెన్ GST సంస్కరణలతో భారత్ కొత్త పన్నుల సంస్కరణల యుగంలోకి ప్రవేశిస్తుందని అన్నారు. నవరాత్రి మొదటి రోజు నుండి GST బచత్ ఉత్సవ్ 140 కోట్ల మంది భారతీయులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన బహుమతి అని ఆయన అన్నారు. వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ మాట్లాడుతూ, నెక్స్ట జెన్ జీఎస్టీ 1.4 బిలియన్ కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. ఈ జీఎస్టీ సంస్కరణలు పేదలు, యువత, రైతులు, మహిళలు, MSME లతో సహా సమాజంలోని ప్రతి వర్గానికి సాధికారత కల్పించడమే కాకుండా, భారతదేశం స్వావలంబన మార్గాన్ని సులభతరం చేస్తాయని అన్నారు.

\- ఎన్ఎస్ డీ

GST- తెలంగాణ

GST 2.0 అమలుతో రాష్ట్ర ఆదాయానికి కలిగే నష్టాలను పూడ్చేందుకు పరిహారం ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. GST ధరల హేతుబద్ధీకరణ అమలులోకి రావటంతో తెలంగాణాకు ఏటా ఏడు వేల కోట్ల రూపాయిల నష్టం వాటిల్లుతుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు కార్మికులకు దసరా బోనస్ ప్రకటించిన

సందర్భంగా హైదరాబాద్ లో ఈ ఉదయం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సింగరేణిలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంచే విషయమై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తామని పేర్కొన్నారు.

-MSL

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

పీఎం ఉజ్వల

నవరాత్రి వేడుకల మొదటి రోజున అర్హత కలిగిన 25 లక్షల కుటుంబాలకు కొత్తగా ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత కనెక్షన్లను అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా ఉజ్వల పథకంలో చేరుతున్న మన తల్లులు, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు అంటూ ప్రధాన మంత్రి నరేంద్రమోది సోషల్ మీడియా పోస్ట్ లో తెలిపారు. పర్వదినం రోజున ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కొత్త ఆనందాన్ని కలిగించడమే కాకుండా, మహిళా సాధికారత కోసం సంకల్పాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు.

ఈ సందర్భంగా పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్ దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ... ఈ ఉజ్వల పథకం 2016లో ప్రారంభమైందని, ఇప్పటికే 10 కోట్ల 30 లక్షల కనెక్షన్లు లబ్దిదారులకు అందజేశామని, ఇప్పుడిచ్చే కొత్త కనెక్షన్లతో కలిపి ఆ సంఖ్య 10 కోట్ల 60 లక్షలు దాటవచ్చని అంచనా వేస్తున్నట్టు చెప్పారు.

(సౌండ్ బైట్ – హర్ దీప్ సింగ్ పూరి)

ఎన్ఎస్డీ

ప్రధానమంత్రి - నవరాత్రి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవరాత్రి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ధైర్యం, నిగ్రహం, దృఢ సంకల్పంతో నిండిన ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త బలాన్ని, విశ్వాసాన్ని తీసుకువస్తుందని ప్రధానమంత్రి సోషల్ మీడియా పోస్ట్ లో ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రోజు నవరాత్రిలో భాగంగా మాత శైలపుత్రిని పూజించే రోజని ఆయన అన్నారు. మాతృ దేవత ప్రేమ, ఆశీర్వాదాలతో, ప్రతి ఒక్కరి జీవితం అదృష్టం, ఆరోగ్యంతో నిండి ఉండాలని మోదీ ఆకాంక్షించారు. ఈసారి నవరాత్రి చాలా ప్రత్యేకమైనదని ప్రధానమంత్రి అన్నారు. జీఎస్టీ పొదుపు పండుగతో పాటు, ఈ సమయంలో స్వదేశీ మంత్రం కొత్త శక్తిని పొందబోతోందని అన్నారు. అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం సంకల్పాన్ని సాధించడానికి అందరూ సమిష్టిగా ప్రయత్నించాలని మోది పిలుపునిచ్చారు.

-ఎన్ఎస్ డీ

IMD WEATHER

ఒడిషా, పశ్చిమబెంగాల్ లో అక్కడక్కడ ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలలో కూడా ఇలాంటి పరిస్థితులే ఉంటాయని పేర్కొంది. గుజరాత్, గోవా, కేరళ, మాహే, కొంకణ్, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, మరట్వాడా, కర్నాటక, తెలంగాణాల్లో కూడా ఈరోజు అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆంధ్రప్రదేశ్, ఒడిషా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో జాలర్లు సముద్రంలో చేపలు వేటకు ఈ నెల 27 వరకు వెళ్ళరాదని హెచ్చరిస్తూ, ఇదివరకే సముద్రంలో చేపల వేటకు వెళ్ళిన వారు ఈ నెల 24వ తేదీలోపు వెనక్కి తిరిగి రావాలని సూచించింది.

NSD

MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 28వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 126వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార,

ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

NSD

J&K: ANTI TERROR OPERATIONS

జమ్మూ కాశ్మీర్ లోని ఉదంపూర్, దోడ, కిస్తవార్ జిల్లాల్లో ఉగ్రవాదులతో ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్లను జమ్మూ కాశ్మీర్ సైనిక దళాల లెఫ్ట్ నెంట్ జనరల్ పి.కె.మిశ్రా సమీక్షించారు. శుక్రవారం జరిగిన ఎన్ కౌంటర్ లో ఒక సైనికుడు అమరుడైన నేపథ్యంలో, దోడా జిల్లా భదెర్వా, ఉదంపూర్ జిల్లా దూదు - బసంత్ ఘుర్ లోని సియోజ్ ధార్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు జరుగుతున్నాయని జమ్మూ ఆకాశవాణి విలేకరి తెలియజేస్తున్నారు.

ఎన్.ఎస్.డి.

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**DAY PM ARUNACHAL**

Prime Minister Narendra Modi today launched infrastructure projects worth over 5,100 crore rupees in Arunachal Pradesh, highlighting the state's growing role in energy and regional development. PM Modi virtually laid the foundation stones for two major hydropower projects in Shi Yomi district, and a convention centre in Tawang. The Prime Minister also rolled out projects worth over Rs 1,290 crore across sectors, including road connectivity, healthcare, and fire safety.

Later addressing a public meeting at Indira Gandhi Park in Itanagar, Prime Minister said, the land of Arunachal is not only the land of the rising sun but also a cradle of patriotism. He said, just as the first colour of the Tricolour is saffron, similarly the first colour of Arunachal is saffron. Every person here is a symbol of valour and simplicity. Modi said, during the tenure of NDA government, central ministers have visited the northeast more than 800 times and strived to go to far-reaching districts and villages. He said that as a Prime Minister, he has come to the northeast more than 70 times. Prime Minister said, We regard all eight Northeastern states as forms of Goddess Lakshmi. Therefore, we cannot see this region lagging in development.

Prime Minister Narendra Modi will inaugurate the redeveloped Mata Tripura Sundari temple, one of the 51 Shakti Peethas worshipped by Hindus at Tripura’s Udaipur later today.